


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 243 | గురువారం 04- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## పార్టీలో ఉన్నప్పుడు వాళ్ల అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బుధవారం ప్రెస్‌మీట్‌లో కవిత కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. ''జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను.

## కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం: మహేశ్ కుమార్ గౌడ్

### కవితకు భాగస్వామ్యం లేకుండా అవినీతి జరిగిందా



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కవిత రాజీనామాపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవిత కొన్ని కఠోర సత్యాలు, కొన్ని అబద్ధాలు మాత్రమే మాట్లాడారని ఆయన అన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానంలో ఉన్న కవితకు అవినీతి వ్యవహారాల్లో భాగస్వామ్యం లేకుండా అవి జరిగాయని అనటం అసాధ్యమని విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకున్న తర్వాత, వాటాలో తేడా రావడంతోనే కవిత బహిరంగ వేదికపైకి వచ్చారని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా.. సీబీఐ విచారణకు ఎందుకు ఇచ్చినట్టు!



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా.. సీబీఐ విచారణకు ఎందుకు ఇచ్చినట్టు అని ప్రభుత్వంను ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సీబీఐ మీద నమ్మకం లేదన్న కాంగ్రెస్.. ఇప్పుడు ఎందుకు ఇచ్చినట్టు అని విమర్శించారు. బీజేపీపై బట్ట కాల్చి మీద వేసేందుకు సీబీఐకి కేసు అప్పగించారని.. సీబీఐకి ఈ ప్రభుత్వం సహకరిస్తుందన్న నమ్మకం తనకు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే చెప్పేందుకు.. ఇదంతా ఒక పన్నాగం అని మండిపడ్డారు.

## ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తి



## ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర

- సింగరేణి ఓటమి ఆశ్చర్యం కాదు.... ప్రజలు విశ్వాసం చూపలేదు
- కాళేశ్వరం ప్రాజెక్టు ప్రపంచంలో అతిపెద్దదైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్
- ఢిల్లీకి మూటలు మోయడమే పని చేస్తున్న కాంగ్రెస్ నేతలు
- కేసీఆర్ ప్రేమను బీజేపీ, కాంగ్రెస్ అర్థం చేసుకోలేవు: 'దండుపాళ్యం బ్యాచ్'గా కాంగ్రెస్‌కి కేటీఆర్ తిట్లు

**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సిద్దిపేటలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ప్రెస్‌మీట్ నిర్వహించి పలు అంశాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సింగరేణి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడాన్ని ఆశ్చర్యకరంగా పేర్కొన్న ఆయన, పార్టీ ఇచ్చిన 10 హామీల్లో 8 నెరవేర్చినా ప్రజలు విశ్వాసం చూపలేదని అన్నారు. కాంగ్రెస్ 22 నెలల పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరని, ముఖ్యంగా రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని విమర్శించారు.



## తల్లిని అవమానించడం మా సంస్కృతిలోనే లేదు

### ప్రధాని మోడీపై తేజస్వీ యాదవ్ కౌంటర్ ఎటాక్



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తన తల్లిని అవమానించిన వారిని దేశ ప్రజలు క్షమించరంటూ కాంగ్రెస్, ఆర్జేడీపై ప్రధాని మోడీ చేసిన విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్. ఒక తల్లి అందరికి తల్లి లాంటిందే. ఎవరి తల్లినీ అగౌరవపరచడం, అవమానించడం మా సంస్కృతిలో లేదని కౌంటర్ ఇచ్చారు. ప్రధాని మోడీ గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తల్లి సోనియా గాంధీని జెర్సీ ఆవు అని పిలిచారని గుర్తు చేశారు తేజస్వీ యాదవ్. అలాగే బీహార్ సీఎం నితీష్ కుమార్ ను ఉద్దేశించి గతంలో డీఎన్ఏ వ్యాఖ్యలు ఎవరూ చేశారని మోడీని ప్రశ్నించారు. మహిళలను అవమానించే సంస్కృతి బీజేపీకే ఉందని.. గతంలో బీజేపీ నాయకులు పదే పదే మహిళలను అవమానించిన మోడీ మౌనంగా ఉన్నారని చురకలంటించారు.

## మీ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దు..



- "బీఆర్ఎస్ కుటుంబ కలహాల్లో మమ్మల్ని లాగొద్దు
- 'సచ్చిన పామును చంపాల్సిన అవసరం లేదు "ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గృహ నిర్మాణ శాఖ మంత్రిగా సమర్థుడైన పొంగులేటిని నియమించాం
- "బీఆర్ఎస్‌లో అవినీతి సొమ్మే కలహాలకు కారణమని ఆరోపించిన సీఎం రేవంత్"
- "ఖమ్మం ప్రజలు తెలంగాణ ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన వారని ప్రశంసలు"



## వివరణ కూడా అడగకుండా ఉరి తీశారు

- తండ్రి చిటికన వేలు పట్టుకుని ఉద్యమాలు నేర్చా..
- బీఆర్ఎస్ పార్టీకి కవిత గుడ్‌బై - ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా
- హరీశ్ రావు, సంతోష్ రావు మేకవన్నె పులులు
- కేటీఆర్ 103 రోజులు నన్ను అడగలేదు
- బంగారం ఇంట్లో ఉంటే బంగారు తెలంగాణ కాదని హరీశ్‌పై కవిత సెటైర్లు
- కేటీఆర్, కేసీఆర్‌పై కూడా కుట్రలు జరగొచ్చు
- సిరిసిల్లలో కేటీఆర్ ఓడిపోవాలనే రూ.60 లక్షల ప్లాన్
- హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదు, బబుల్ షూటర్
- బీఆర్ఎస్‌లో వ్యక్తిగత లాభాల కోసం నన్ను బయటకు తీశారు
- నాన్నా పార్టీలో ఏం జరుగుతోందో చూడండి

**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో సభ్యురాలిగా కొనసాగుతున్న కల్వకుంట్ల కవిత బుధవారం బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేస్తూ, పార్టీపై, హరీశ్ రావు, సంతోష్ రావులపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. "జన్మనిచ్చిన తండ్రి కేసీఆర్ చిటికన వేలు పట్టుకుని ఉద్యమాలు నేర్చుకున్నా. ఉద్యమాల పాఠం నాన్న చేతనే వచ్చింది," అంటూ భావోద్వేగానికి లోనైన కవిత, బీఆర్ఎస్ తీరును ఉద్దేశించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనపై పార్టీ సస్పెన్షన్ విధించిన నేపథ్యంలో, బీఆర్ఎస్ భవిష్యత్ దిశపై గంభీరమైన సందేహాలు వ్యక్తం చేశారు.


కవిత తనపై జరుగుతున్న కుట్రలను వివరిస్తూ, "పార్టీలో ఇద్దరు వ్యక్తులు పని గట్టుకుని నాపై విష ప్రచారం చేస్తున్నారు. మహిళా ఎమ్మెల్సీగా బాధపడుతున్న నాకు, అన్న అయిన కేటీఆర్ ఒక్కసారైనా ఎందుకు ఫోన్ చేయలేదు?" అని ఆవేదన వ్యక్తం చేశారు. "కేటీఆర్, కేసీఆర్‌లపై కూడా భవిష్యత్తులో ఇలాంటివే కుట్రలు జరగొచ్చు," అంటూ హెచ్చరికలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు, సంతోష్ రావు లాంటి నేతలు మేకవన్నె పులులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించింది

## సీఎం రేవంత్ ఒక్కడికే కాదు.. ఆ ఇద్దరి టార్గెట్ కూడా కేసీఆరే.. - జగదీష్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది, రేవంత్ రెడ్డి కేసులు, కమీషన్లు అంటూ డ్రామాలు చేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల కంటే కేసీఆర్‌ను ఎక్కువగా తలుచుకునే రేవంత్ రెడ్డే అని విమర్శించారు.

## కాంగ్రెస్‌ది డబుల్ గేమ్..



- కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు కుట్రలు
- ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ, గొర్రెల స్కాం కేసులపై చర్యలు ఎందుకు లేవు?
- కాళేశ్వరం స్కాం బాధ్యులను వదిలిపెట్టం
- సీబీఐ విచారణలో జాప్యం.. కాంగ్రెస్ నిజాయితీపై ప్రశ్నలు: బండి

# మీ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దు..

**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ కుటుంబ పోరుపై సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడన్నా కవిత వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. లక్ష కోట్లు సంపాదించిన కేసీఆర్ ఫ్యామిలీలో కలహాలు మొదలయ్యాయని.. అవినీతి సొమ్ము పంపకాల్లో తేడాలు వచ్చి అక్క, అన్న, చెల్లి, బావ ఒకరినొకరు కత్తులతో పొడుచుకుంటున్నారని అన్నారు. టీవీలు, పేపర్లు సంపాదించుకున్నారు.. వాటి కోసం కొట్టుకుంటున్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్మే ఇవాళ వాళ్ల మధ్య చిచ్చు పెట్టిందని, వాటాల కోసం వాళ్లు వాళ్లు కొట్టుకుంటూ మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలే బొంద పెట్టారని.. సచ్చిన పామును చంపాల్సిన అవసరం మాకేముందని ఎద్దేవా చేశారు. మీ కుటుంబ పంచాయితీలోకి మమ్మల్ని లాగొద్దని హెచ్చరించారు.

బుధవారం ఖమ్మం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల పైలాన్?ను ఆవిష్కరించారు సీఎం రేవంత్. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్దిదారులతో కలిసి గృహ ప్రవేశం చేశారు. ఆ తర్వాత దామరచర్లలో ఏర్పాటులో చేసిన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ తొలి దశ ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచలోనే మొదలైందని, ఖమ్మం జిల్లా ప్రజల తెలంగాణకు దిశ దిశను చూపించారన్నారు.

“1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమానికి దశ దిశ నేర్పిన జిల్లా ఖమ్మం జిల్లా. రాష్ట్రంలో ఏం జరిగిన స్పందించే ప్రతి ఘటించే జిల్లా ఖమ్మం జిల్లా. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్?తో కలిశారు. ఇది ఎన్నికల స్టంట్ కాదు. ప్రజలు ఆలోచన చేయాలి. రోటి, కప్డా, మకాన్ అనే నినాదాన్ని నాడు ఇందిరమ్మ కొనసాగిస్తే, అదే నినాదాన్ని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి గల్లీ గల్లీ.. ఊరు ఊరు తిరిగి ప్రతి పేద వాడికి 25 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు ఉన్న ఊర్లోనే ఓట్లు అడుగుతామని 2023 ఎన్నికల్లో కేసీఆర్?కు సవాలు విసిరా. హనుమంతుడి గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని ఊరు లేదు. అటు పొద్దు ఇటు పొడిచిన ఇందిరమ్మ ఇళ్లను అడ్డుకోలేరు. ఇండ్ల నిర్మాణానికి సమర్థవంతంగా పని చేసే మంత్రి కావాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డికి గృహ నిర్మాణ శాఖను కేటాయించాము.

ఢిల్లీలో సోనియమ్మ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే?తో మాట్లాడి పొంగులేటికి మంత్రి పదవి ఇప్పించా. కేసీఆర్ అంతు చూసేందుకు నాకు సమయం కావాలని.. పొంగులేటిని రెవిన్యూ శాఖ మంత్రిని చేశా. నా అంచనా తప్పలేదు.. నేను అనుకున్నట్లుగానే ఎలాంటి తప్పు జరగకుండా సమర్థవంతంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పేదలు ఇందిరమ్మ ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసినప్పుడు కలిగిన ఆనందం నేను జూబ్లీహిల్స్?లో గృహప్రవేశం చేసిన రోజు కూడా రాలేదు.

4500 ఇండ్లు కేవలం అశ్వరావు పేటకు ఇచ్చా. కొందరికి పేదరికం అంటే ఎక్స్ కర్షన్.. మేము పేద వర్గంలో పుట్టి పెరిగి, వారితో అన్ని సమానంగా పంచుకున్నాం. పేదలుగా బతకడం మా జీవన విధానం. పేదరికం తెలిసి, కుటుంబ సభ్యులుగా భావించే పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇందిరమ్మను పేద ప్రజల గుండెల్లో అమ్మలా గుడి కట్టుకున్నారు. పేదలు కళ్లు కాయలు కాసేలా వేచి చూసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సంక్షేమం అందలేదు.

నా ఇంట్లో తినే బియ్యం పేదలు తినాలని సంకల్పించా. అందుకే రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నాం. అన్ని సంక్షేమ పథకాలు అందిచడం ఇందిరమ్మ రాజ్యానికే సాధ్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయస్ఫూర్తి కలిగిన జిల్లా. అందుకే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రులను చేశాం. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండి ఉంటే పేద వర్గాల కష్టాలు తీరిపోయేవి” అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి

# ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికల తర్వాత చెప్పుల జాతర



ఎన్నికల ముందు హామీల జాతర పెట్టిన కాంగ్రెస్, ఎన్నికల తర్వాత మాత్రం చెప్పుల జాతర మిగిల్చిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. “ఆనాటి రోజులు తిరిగి తెస్తానని రేవంత్ నిజమే చెప్పాడు.. కానీ చెప్పి మరీ నిజాయితీగా మోసం చేశాడు” అని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓవర్ కాన్ఫిడెన్స్ కారణంగానే వెనుకబడ్డామని అంగీకరించారు.

కాళేశ్వరం ప్రాజెక్టు విషయమై కేటీఆర్ విపులంగా వివరించారు. గోదావరి జలాలు సమృద్ధిగా దొరికే మెడిగడ్డలో ఈ ప్రాజెక్టును నిర్మించామని, 21 పంప్ హౌస్‌లు, 19 సబ్‌స్టేషన్లు, 15 రిజర్వాయర్లు, వందల కిలోమీటర్ల సొరంగాలు, వేల కిలోమీటర్ల గ్రావిటీ కాల్వలతో ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరం నిలిచిందని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టు కట్టినా కేసీఆర్‌పై సీబీఐ విచారణ పెట్టడం ఆశ్చర్యమని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో కరోనా సమయంలో కూడా ఆదాయం సున్నా అయినా సంక్షేమ పథకాలు ఆగలేదని కేటీఆర్ గుర్తు చేశారు.కాంగ్రెస్ నాయకులు మాత్రం ఢిల్లీకి మూటలు మోయడమే పని చేసుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం తెలంగాణ అప్పులు మూడు లక్షల కోట్లకు పైగా ఉన్నాయంటూ అబద్ధాలు చెబుతోందని, వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 10, 11 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. తెలంగాణపై కేసీఆర్‌కి ఉన్న ప్రేమ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఉండదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలను “దండుపాళ్యం బ్యాచ్”గా అభివర్ణించిన ఆయన, “మన దగ్గర ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు” అని ఆరోపించారు.

# తల్లిని అవమానించడం మా సంస్కృతిలోనే లేదు: ప్రధాని మోడీపై తేజస్వీ యాదవ్ కౌంటర్ ఎటాక్



బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దర్భంగాలో జరిగిన కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రధాని మోడీ, ఆయన దివంగత తల్లిపై ఓ కాంగ్రెస్ కార్యకర్త అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. మోడీ, ఆయన తల్లిని కాంగ్రెస్ కార్యకర్త అసభ్య పదజాలంతో దూషించడంతో తీవ్ర దుమారం రేపింది.

ఈ ఘటనపై బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. కాషాయ పార్టీ అగ్రనేతలు అమిత్ షా, జేపీ నడ్డా వంటి నేతలు కాంగ్రెస్ కార్యకర్త వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తనను, తన తల్లిని కాంగ్రెస్ కార్యకర్త దూషించడంపై ప్రధాని మోడీ కూడా రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్, ఆర్జేడీలపై విమర్శలు వర్షం కురిపించారు మోడీ.

నన్ను, దివంగత నా తల్లిని దూషించిన వారిని నేను క్షమిస్తాను.. కానీ ఈ దేశ ప్రజలు తమ తల్లిని అవమానించడాన్ని ఎప్పుడూ సహించరని అన్నారు. ముఖ్యంగా బీహార్ ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. తల్లులను దూషించే కాంగ్రెస్, ఆర్జేడీకి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీహార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ప్రధాని మోడీ. ఈ క్రమంలోనే మోడీ వ్యాఖ్యలపై తేజస్వీ యాదవ్ పై విధంగా ఎదురు దాడి చేశారు.

# కవిత.. కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం: మహేశ్ కుమార్ గౌడ్

**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కవిత రాజీనామాపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కవిత కొన్ని కఠోర సత్యాలు, కొన్ని అబద్ధాలు మాత్రమే మాట్లాడారని ఆయన అన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ పాలనలో కీలక స్థానంలో ఉన్న కవితకు అవినీతి వ్యవహారాల్లో భాగస్వామ్యం లేకుండా అవి జరిగాయని అనటం అసాధ్యమని విమర్శించారు. ప్రజల సొమ్ము దోచుకున్న తర్వాత, వాటాలో తేడా రావడంతోనే కవిత బహిరంగ వేదికపైకి వచ్చారని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

కవిత నిజంగా అవినీతి విషయాల్లో ఆధారాలు ఇస్తే వాటిని పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా లిక్కర్ మార్ట్ కేసు, ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రిపై ఎత్తేసిన కేసు వంటి అంశాలపై సరైన వివరాలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కేసీఆర్‌పై స్ప్రే చేయాల్సిన అవసరం లేదన్నారు. “స్ప్రే చేయడం మాకు అలవాటు కాదు.. ఫోన్ ట్యాప్‌లు మీరు చేశారు. మీరు మీలో మీరే గొడవ పడి బయటపడుతున్నారు” అంటూ బీఆర్ఎస్ నాయకత్వంపై విరుచుకుపడ్డారు. ఆయన కవిత ఇటీవలే అమెరికా నుండి తిరిగివచ్చిన తర్వాత హరీష్ రావు, సంతోష్‌పై ఆరోపణలు చేయడం, అంతకు ముందు కేటీఆర్‌పై విమర్శలు చేయడం బీఆర్ఎస్ లోపల విభేదాలను బహిర్గతం చేస్తోందని అన్నారు.

కవిత రాజీనామా చేయడాన్ని మహేష్ గౌడ్ స్వాగతించారు. నైతికతకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయడం శుభపరిణామమని అన్నారు. “కవిత కేసీఆర్ వదిలిన బాణం మాత్రమే. ప్రజల దృష్టిని డైవర్ట్ చేయడానికి ఇవన్నీ చేస్తున్నారు. అయితే నైతికతతో తీసుకున్న ఈ నిర్ణయం సానుకూలమే” అని వ్యాఖ్యానించారు. అంతేకాక, రాబోయే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ అనే పార్టీ రాజకీయ ముఖచిత్రంలో ఉండదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# సీఎం రేవంత్ ఒక్కడికే కాదు.. ఆ ఇద్దరి టార్గెట్ కూడా కేసీఆరే.. జగదీష్ రెడ్డి

**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది, రేవంత్ రెడ్డి కేసులు, కమీషన్లు అంటూ డ్రామాలు చేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల కంటే కేసీఆర్‌ను ఎక్కువగా తలుచుకునే రేవంత్ రెడ్డే అని విమర్శించారు. బడి పిల్లల ముందు కూడా కేసీఆర్ మీద చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ పేరు తలచుకుంటేనే ఆయనకి నిద్ర పడుతుందని ఎద్దేవా చేశారు. ఇవాళ కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద జరుగుతున్న కుట్రల వెనుక సీఎం రేవంత్ ఒక్కడే కాదు.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మానసికంగా దెబ్బతీసి రాజకీయంగా వాడుకోవాలనేది వారి ఉద్దేశం అని అన్నారు. కేసీఆర్ మళ్ళీ గెలిస్తే దేశంలో కీలకంగా మారుతాడనే భయం అందరిలోనూ మొదలైందని చెప్పుకొచ్చారు.

# ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తి: డీసీపీ శిల్పవల్లి




**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి. నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 2025, సెప్టెంబర్ 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు డీసీపీ శిల్పవల్లి. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు.

ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీమ్స్, ఎస్వోటీ పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు. పెద్ద విగ్రహాలు నిమజ్జనం అయ్యేవరకు కానిస్టేబుల్ స్థాయి అధికారి ఉంటాడని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను విసిరేయకుండా క్రేన్ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని సూచించారు.

# మా వస్తువులపై భారత్ సుంకాలు ఎక్కువే - ట్రంప్



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సుంకాలతో విరుచుకుపడుతోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. తమ వస్తువులపై ఆయా దేశాలు అత్యధిక టారిఫ్‌లు విధిస్తున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా భారత్ సుంకాలతో తమని చంపేస్తోందంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. తమ వస్తువులపై సుంకాలు ఉండవని ఢిల్లీ అంగీకరించిందని చెప్పిన ఆయన.. భారత్ వస్తువులపై 50శాతం టారిఫ్‌లు విధించడాన్ని మరోసారి సమర్థించుకున్నారు. “మాపై పలు దేశాలు సుంకాలు విధించాయి. చైనా సుంకాలతో చంపేస్తోంది. టారిఫ్‌లతో భారత్ మమ్మల్ని చంపుతోంది. బ్రెజిల్ కూడా భారీ సుంకాలు విధిస్తోంది” అని ట్రంప్ పేర్కొన్నారు. స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో ఇంటర్వ్యూ మాట్లాడిన ఆయన.. మరేదేశం అర్థం చేసుకోని విధంగా టారిఫ్‌ల గురించి తాను అర్థం చేసుకున్నానని చెప్పారు. “అందరికంటే ఎక్కువగా సుంకాల గురించి అర్థం చేసుకున్నా. నేను చేపట్టిన చర్యలతోనే ఆయా దేశాలు దిగివస్తున్నాయి. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధిస్తున్న దేశం భారత్. తమ వస్తువులపై సుంకాలు ఉండవని వాళ్లు నాకు చెప్పారు. నేను ఈ చర్యలు తీసుకోకుండా ఉంటే వాళ్లు దిగివచ్చేవారు కాదు. అందుకే సుంకాలు ఉండాలి. ఆర్థికంగా మరింత బలపడతాం” అని ట్రంప్ వెల్లడించారు.

అనేక దేశాలపై విధిస్తున్న టారిఫ్‌లు అక్రమమని ఓ ఫెడరల్ అప్పీలు న్యాయస్థానం చేసిన వ్యాఖ్యాలపై స్పందించిన ట్రంప్.. ఆ కేసును ఇతర దేశాలు స్పాన్సర్ చేస్తున్నాయని ఆరోపించారు. భారత సుంకాలపై ఇటీవల మాట్లాడిన ట్రంప్.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందునే ఈ చర్యలు తీసుకున్నామని చెప్పిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌ది డబుల్ గేమ్.. : బండి సంజయ్

**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేసీఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సీబీఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం... హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బీఆర్ఎస్‌కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల స్కాం కేసులను సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని బండి సంజయ్ ప్రశ్నించారు. “కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని మొట్టమొదట డిమాండ్ చేసింది నేనే. 20 నెలలుగా విచారణ చేయకుండా కేసును నీరుగార్చిన చరిత్ర కాంగ్రెస్ దే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ఎందుకు సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయడం లేదు?. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, అధికారుల ఇండ్లపై దాడుల్లో వందల, వేల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడ్డాయి... జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై చర్యలేవి?. యాక్షన్ టేకెన్ రిపోర్ట్(ఏటీఆర్) ఏది?. సీబీఐకి ఇచ్చి చేతులు దులుపుకుని కోర్టులో సరైన వాదనలు విన్పించకుండా కేసును నీరుగార్చి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాలనే కుట్రలు చేస్తారా?. కాళేశ్వరంపై వాదనలు విన్పించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది. కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా ఆధారాలు చూపుతూ సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు... అట్లా రాయకుండా రెండేండ్లుగా ఎందుకు జాప్యం చేసి కేసును నీరుగార్చారు. ఏదేమైనా కాళేశ్వరం స్కాం బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.” అని బండి సంజయ్ హెచ్చరించారు.

# వివరణ కూడా అడగకుండా ఉరి తీశారు

“వాళ్లు పార్టీని తమ హస్తగతం చేసుకోవాలనే కుట్ర చేస్తున్నారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదు, బబుల్ షూటర్. సమస్యలు తానే సృష్టించి, తానే పరిష్కరించుకున్నట్లు ప్రచారం చేసుకుంటారు,” అని విమర్శించారు

2018 ఎన్నికల్లో హరీశ్ రావు అనధికారికంగా 25 మంది ఎమ్మెల్యేలకు అదనపు ఫండింగ్ చేశారు. అంతేకాక, సిరిసిల్లలో కేటీఆర్‌ను ఓడించేందుకు రూ.60 లక్షలు పంపినట్టు తెలిసిందని పేర్కొన్నారు. “వారు పార్టీకి సేవ చేస్తారా? లేదా కుట్రలు చేస్తారా?” అంటూ ప్రశ్నించారు.

“రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేశా. తెలంగాణ కోసం పోరాడాను. అయినా ఒక్క వివరణకైనా అవకాశం ఇవ్వకుండా నన్ను సస్పెండ్ చేశారు,” అని కవిత ఆరోపించారు. బీఆర్ఎస్‌లో తన పాత్రను నాటి నుంచి గుర్తు చేసుకుంటూ, “తన శరీరం బీఆర్ఎస్ అయితే, ఆత్మ మాత్రం జాగృతి” అని తెలిపారు.

తనకు పార్టీపై, నాయకత్వంపై గౌరవం ఉందన్నా, కేసీఆర్‌ను కలవాలనిపించినా, గన్‌మెన్లు అడ్డుకున్నట్టు రాయించారని ఆరోపించారు. పైగా, లేఖ లీక్ చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదో కూడా ప్రశ్నించారు.

తాను బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకం కాదని, కానీ పార్టీ ఎలా మారిపోయిందో చూడలేక బాధపడుతున్నట్లు తెలిపారు. “బీఆర్ఎస్ ఉంటే ఎంత, లేకుంటే ఎంత” అని అనలేదని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు నష్టం చేసే పార్టీ ఉంటే ఎంత.. లేకుంటే ఎంత అని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా తాను పని చేశానన్నారు. బీఆర్ఎస్‌లో తన భాగస్వామ్యం ఏం లేదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.

తాను ప్రస్తుతం ఏ పార్టీలో చేరబోనని, భవిష్యత్తు కార్యాచరణపై అభిమానులతో, జాగృతి కార్యకర్తలతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటానని కవిత స్పష్టం చేశారు.

**“తండ్రి, అన్నపై కోపం లేదు... కానీ న్యాయం కావాలి”**


“కేసీఆర్, కేటీఆర్‌లపై నాకు కోపం లేదు. వాళ్లకు ఏమైనా జరగాలని నేను కోరుకోను. కానీ, న్యాయం మాత్రం కోరుతున్నా. పార్టీ కోసం చేసిన సేవలు గుర్తించకపోవడం బాధాకరం,” అంటూ కవిత ఎమోషనల్ అయ్యారు. “కోట్లల్లో ఒక్కరికి దొరికే తండ్రి నాకు దొరికాడు” అంటూ ఆమె ఉద్వేగాన్ని వ్యక్తం చేశారు.

# కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా.. సీబీఐ విచారణకు ఎందుకు ఇచ్చినట్టు!

బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని, 20 నెలల కింద ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేదని డీకే అరుణ చెప్పారు.'20 నెలల కింద ఈ నిర్ణయం తీసుకుంటే బాగుండేది. బీజేపీ పైన బురద జల్లేందుకే ఈ సీబీఐ విచారణ. బీఆర్ఎస్‌ను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోంది. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పని చేస్తుంది. కేసీఆర్‌పై చర్యలు తీసుకోకుండా సీబీఐ విచారణకు ఎందుకు ఇచ్చినట్టు. మేము అధికారంలో అవినీతి సొమ్మును కక్కిస్తామని అన్నారు. కానీ వారిని కాపాడడంలోనే బిజీగా ఉన్నారు. సీబీఐ మీద నమ్మకం లేదన్న కాంగ్రెస్.. సీబీఐకి ఎందుకు ఇచ్చినట్టు. బీజేపీపై బట్ట కాల్చి మీద వేసేందుకు సీబీఐకి ఇచ్చారు. సీబీఐకి ఈ ప్రభుత్వం సహకరిస్తుందని నమ్మకం లేదు. సాక్ష్యాలు ఇవ్వరు.. మాయం చేస్తారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అనే చెప్పేందుకు ఇదంతా ఒక పన్నాగం. బీఆర్ఎస్ హైడ్రామా ఆడుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే. కేసీఆర్ లేకుంటే కవిత ఎవరు' అని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు.

'కేసీఆర్ వారసత్వం పోరాటం.. ఒకరి పైన ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. కేసీఆర్ సపోర్ట్ లేకుండా కాళేశ్వరంలో ఏదైనా జరిగిందా?. అవినీతికి బాధ్యత ఆ కుటుంబంలోని అందరిదే. లిక్కర్ కేసులో కవిత కూడా జైలుకు పోయి వచ్చింది. గద్వాలలో అభివృద్ధి కుంటుపడింది. అక్కడ ప్రజా ప్రతినిధికి ఎలాంటి సంబంధం లేదు. మెడికల్ కాలేజీలో మా ప్రయత్నం కూడా ఉంది. ఈ విషయంపై చర్చకు సిద్ధం. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో.. ఇదంటే ఆయనకు కోపం వస్తుంది. చేతకాని వాళ్ళు చాలా మాట్లాడుతారు. ఆయన చేతనయ్యి గెలవలేదు.. చావు తప్పి లొట్టపోయి గెలిచారు. మహబూబ్ నగర్ నా సొంత జిల్లా. నేను ఎక్కడో పోయి పోటీ పడలేదు. మా ఇంట్లో నుండే ఆయనకి రాజకీయ జీవితం.. మేము లేకపోతే అయన ఎక్కడ. కొమ్ములొచ్చి చాలా మాట్లాడుతున్నారు' అని డీకే అరుణ ఫైర్ అయ్యారు.

# పార్టీలో ఉన్నప్పుడు వాళ్ల అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?: కవితకు రఘునందన్ ప్రశ్న



**న్యూస్ డెస్క్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. బుధవారం ప్రెస్‌మీట్‌లో కవిత కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు.

“జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు” అని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు.

## యూరియా కొరకు అవస్థ పడుతున్న రైతులు



**సంగెం, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** యూరియా కొరకు అవస్థ పడుతున్న రైతులను పట్టించుకోని ప్రజా ప్రభుత్వమని సంగెం మండల కేంద్రంలోని కాపుల కనపర్తి సొసైటీలో ఉదయం 7 గంటల నుంచి క్యూ లైన్ లో నిలబడి అవస్థలు పడుతున్న రైతులు, నిలబడే ఓపిక లేక లైన్లో చెప్పులు పెట్టి బాధతో ఏమి చేయాలో తెలియని స్థితిలో రైతులు అరిగోస పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యూరియాను సరిపడా గోదాములకు తరలించి ఇవ్వాలని రైతులు ప్రాధేయపడుతున్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బర్త్డే సందర్భంగా అన్నదానం - వి.యం.ఆర్. ఆధ్వర్యంలో



**కుత్బుల్లాపూర్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కుత్బుల్లాపూర్ 132 డివిజన్ పరిధిలోని వి ఎం ఆర్ కాపు సేవాసమితి ఆధ్వర్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ (ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్) పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది పెద్దలు తోట శివాజీ , దేగ రాజ్ కిరణ్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో వి యం ఆర్ కాపు సేవాసమితి కమిటీ సభ్యులు, ప్రెసిడెంట్ లింగం రవి, వైస్ ప్రెసిడెంట్ విల్లా మూర్తి, చెన్నంశెట్టి కోటేశ్వరరావు, కుప్పాల మల్లికార్జున్ రావు. జనరల్ సెక్రెటరీ పులిగడ్డ కిషోర్, ట్రెజరర్ రామ్మోహన్ తోట. నాగరాజు పప్పుల, గాజుల జగన్, రాధాకృష్ణ. కర్రీ టూరి కళ్యాణ్, శీను గౌడ్, రాపాక వెంకటేష్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వైర్లతో పొంచి ఉన్న ప్రమాదం



**నర్సింహులపేట, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మండలంలోని ఎర్రలచ్చయ్యగూడెం స్టేజి నుండి ధన్సింగ్ తండాకు వెళ్ళే దారిలో ఎస్ ఎస్ థర్డ్ లైన్ మార్గంలో పైన 11కేవీ లైన్,కింద ఎల్ టి విద్యుత్తు వైర్లు తక్కువ ఎత్తులో ఉండడంతో ప్రమాదం పొంచి ఉందని ఎర్రలచ్చయ్యగూడెం (బంజర)గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గాలికి విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండడంతో విద్యుత్ శాఖ సిబ్బంది రౌతులను కట్టి ఇలా గాలికి వదిలేశారన్నారు. ఇలా ఉండడంతో గాలి వీచినప్పుడల్లా విద్యుత్ వైర్లు ఒకదానికొకటి ఆనుకొని వ్యవసాయ మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు స్థానిక విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలని ఎర్రలచ్చయ్య గూడెం (బంజర)రైతులు కోరుతున్నారు.

## గోపాలగిరి-చర్లపాలెంలో మహా అన్నదానం విజయవంతం



**తొర్రూరు, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** మండలం గోపాలగిరి, చర్లపాలెం గ్రామాల్లో బుధవారం గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గోపాలగిరిలో జరిగిన అన్నదానంలో గ్రామస్తులు విస్తృతంగా పాల్గొన్నారు.అనంతరం చర్లపాలెం గ్రామానికి చేరుకున్న చైర్మన్‌కు మహిళలు మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. యువకులు డప్పులు మోగిస్తూ ఊరంతా ర్యాలీగా తీసుకెళ్లి గణపతి మండపానికి చేర్చారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ దైవచింతనతోనే మనిషిలో మార్పు వస్తుంది. దైవం%-%ధర్మం నమ్మినవారు ఎప్పుడూ సన్మార్గంలో నడుస్తారు. గణపయ్య ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంచు సంతోష్, మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం , సీనియర్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, చిట్టిమల్ల మహేష్, ఎద్దు మహేష్ యాదవ్, యనమాల రాకేష్, రవి, అంజయ్య, బుచ్చిరెడ్డి, హరికృష్ణ, మురళి, రామ్మోహన్ రెడ్డి, గజ్జి యాకయ్య, పులి గుజ్జ రామచంద్రు, సింగారపు యాకన్న తదితరులు పాల్గొన్నారు. మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పత్తి దిగుమతులపై విధించిన సుంకాన్ని ఉపసంహరిస్తూ ఇచ్చిన కేంద్ర ఉత్తరవులను వెంటనే ఉపసంహరించాలి

### ఎస్ కె ఎం రాష్ట్ర నాయకుడు సోమిడి శ్రీనివాస్



**గీసుకొండ, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** పత్తి దిగుమతి పై విధించిన 11% సుంఖాన్ని 19 ఆగస్టు 2025న ఇచ్చిన కేంద్ర ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించాలి, అదే సమయంలో పత్తి దిగుమతులపై 50 శాతం దిగుమతి సుఖాన్ని విధించాలి అని గీసుకొండ మండల తహసిల్దార్ ద్వారా భారత ప్రధాని నరేంద్ర మోడీ కి పంపించే విధంగా మెమోరండాన్ని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ ప్రియాంక కి అందించడం జరిగింది . ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత వాణిజ్య విధానం రూపకల్పన సందర్భంలో ఆగస్టు 7 2025న భారత రైతుల ప్రయోజనాలపై రాజీ పడబోమని ప్రకటించారు రైతుల ప్రయోజనాల రక్షణ కోసం మీరు వ్యక్తిగతంగా ఎంతో ఖర్చు అయినా భరిస్తామని ప్రకటించారు. ఇదే విధంగా ఆగస్టు 15న స్వతంత్రం దినోత్సవ ఉపన్యాసంలో రెడ్ పోర్ట్ నుండి రైతులు, పశు పెంపకాదారు మత్స్యకారుల రక్షణ కోసం కట్టి గోడగా నిలుస్తామని ప్రకటించారు. కానీ, నాలుగు రోజులే ఆగస్టు 19న పత్తి దిగుమతులపై విధిస్తున్న 11% శాతం సుఖాన్ని మొదటి అక్టోబర్ చివర వరకు ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు పొడిగించారు. తద్వారా పత్తి రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి టెక్స్టైల్ మిల్లు యజమానులకు మద్దతిస్తున్నారు అదేవిధంగా రైతులు ప్రయోజనాలను అమెరికన్ సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు బలి పశువులుగా మార్చారు , పత్తి దిగుమతి సుంకం ఈ విధంగా రద్దు చేయడం వలన స్థానిక మార్కెట్లలో పత్తి ధరలు పడిపోతాయి, దేశంలోని 60 లక్షల మంది పత్తి రైతు కుటుంబాల జీవనాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయి , ఇప్పటికే పత్తి రైతులు తీవ్ర రుణభారంతో ఉన్న విషయం ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఈ రకంగా సుంకాన్ని ఎత్తివేయడం రైతులను మరింత ఆర్థిక ఇబ్బందులకు బలి పశువుగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు నాయకులు సిరుల రవీందర్, పోడేటి బాబు, రత్నాకర్ రెడ్డి, చందు నాయక్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

### ప్రెసిడెంట్ శీలం వీరేందర్ కుమార్



**కుత్బుల్లాపూర్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని సూరారం కాలనీ శ్రీ వినాయక యువజన సంఘం భవాని నగర్ లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సూరారం కాలనీ భవాని నగర్ లో శ్రీ వినాయక యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు గణపతి నవరాత్రి ఉత్సవాల కొరకు 25 అడుగుల మట్టి క్షీరసాగరణ మదన రూపంలో గణనాథుడు కొలువై ఉన్నాడు గణనాథుని ప్రతిమను భవాని నగర్ లోని మండపం వద్దనే తయారు చేయడం అక్కడే నిమజ్జనం చేయడం విశేషం.అలాగే 8 వరోజు ప్రత్యేక పూజలు చేసి 2000 మందికి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీ వినాయక యువజన సంఘం అధ్యక్షులు శీలం వీరేందర్ కుమార్, జనరల్ సెక్రెటరీ గుమ్మడి శ్యామ్ రావు, ట్రెజరర్ వేణుగోపాల్, వైస్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు శీలం శ్రీకాంత్, గుమ్మడి సురేందర్, అరవింద్, శ్యాంసుందర్ రెడ్డి, పాశం వెంకటేష్, రమేష్, మహేష్ యాదవ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అపురూప కాలనీ కాపు సంఘం ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**కుత్బుల్లాపూర్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సుభాష్ నగర్ 130 డివిజన్ పరిది లోని కాపు సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని మహదేవపురం ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లల మధ్యలో కేక్ కటింగ్ చేసి బెడ్ సీట్లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ సీనియర్ నాయకులు యం ఎస్ వాసు, పాల్గొని వారికి బెడ్ సీట్లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, 130డివిజన్ అధ్యక్షులు విజయ్ ద్రారెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు సాయి నేత, కాపు సంఘం అధ్యక్షులు పాలంకి రామకృష్ణారావు, అడబాల వెంకటరత్నం, పొట్టి నరేంద్రబాబు, సిహెచ్ బాబ్జి, కే రామకృష్ణ, బండారి శ్రీనివాస్, మల్లిబాబు, భూమా ఉమా, నాని, గంధం నాని,ప్రవీణ్, యువజన నాయకులు పాలవలస రవికుమార్, అపరూప మోడీ బిల్డర్ అధ్యక్షులు సాయన్న మహేష్, జనరల్ సెక్రెటరీ రవికాంత్, భరత్ కుమార్, రామారావు, గంధం నాని, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు

## కూలిన రోడ్డు మార్గం ఇబ్బందుల్లో కపూర్య తండావాసులు

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**తొర్రూర్ ,03 సెప్టెంబర్ (కెరటం న్యూస్)** తొర్రుర్ మండలంలోని చింతలపల్లి గ్రామ శివారులో ఉన్నటువంటి కపూర్య తండకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి కల్వర్టు వద్ద గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు మట్టి రోడ్డు కుంగి కూలిపోవడంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కపూర్య తండకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి కల్వర్టు వద్ద రోడ్డు కూలిపోవడంతో తండా నుండి తొర్రూర్ కి రావటానికి తండావాసులు అనేక అవస్థలకు గురవుతున్నారని, తండాకు చెందిన పిల్లలు స్కూల్ కి వెళ్లాలంటే భయపడుతున్నారని పేర్కొంటూ రోడ్డు కూలిపోయి గత ఐదు రోజులు అవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమని తండాకు వెళ్ళటానికి రోడ్డు మార్గం లేకపోవడంతో తండావాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కూలిపోయిన రోడ్డు మార్గాన్ని తక్షణమే మరమ్మత్తు చేసి తండవాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని తండావాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, తండావాసులు ధరావత్ విజయ, బాలు,ధరావత్ బీములు,గూగులోత్ సాగర్,ధరావత్ వెంకన్న,ధరావత్ రవి,ధరావత్ ప్రవీణ్, ధరావత్ యాకన్న ధరావత్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కాపు వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నళిని కృష్ణ



**కుత్బుల్లాపూర్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గాజుల రామారం 125 డివిజన్ పరిధిలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక బాలాజీ లేఅవుట్‌లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కేక్ కట్టింగ్ కార్యక్రమం బిజెపి నాయకులు గాజులరామారం జిహెచ్ఎంసి కార్పొరేటర్ రవుల శేషగిరి చేతులు మీదుగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నలిని కృష్ణ ఆధ్వర్యంలో, కాపు వెల్ఫేర్ అసోసియేషన్ గాజులరామారం సర్కిల్ సంయుక్తంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బంగారయ్య, లోవకుమార్, బీజేపీ పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ సాయి నాథ్, కాపు వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవికాంత్, కమిటీ సభ్యులు సత్య, పులి కుమార్, వీరబాబు, యువజన అధ్యక్షుడు పాలవలస రవికుమార్, గడ్డమీది భరత్, రామారావు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులు ప్రజలందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ధోనీలా అవ్వాలనుకుంటున్నా.. మాహీపై పాక్ కెప్టెన్ ప్రశంసలు

స్పోర్ట్స్ న్యూస్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్): భారత మాజీ కెప్టెన్ ఎం.ఎస్ ధోనీ తనకు స్ఫూర్తి అని పాకిస్తాన్ మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ ఫాతిమా సనా తెలిపింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ధోనీపై ప్రశంసలు కురిపించింది. ధోనీలా అవ్వాలనుకుంటున్నట్టు చెప్పింది. 'వరల్డ్ కప్ లాంటి పెద్ద టోర్నీలో కెప్టెన్‌గా ఉండటం టెన్షన్ పెడుతుంది. కానీ, నేను కెప్టెన్‌గా మహేంద్ర సింగ్ ధోనీని స్ఫూర్తిగా తీసుకుంటా. భారత, సీఎస్కే కెప్టెన్‌గా ధోనీ ఉన్నప్పటి మ్యాచ్‌లను నేను చూశాను. మైదానంలో అతను తీసుకునే నిర్ణయాలు, ప్రశాంతంగా ఉండటం, ప్లేయర్లకు మద్దతు ఇవ్వడం.. ఇలాంటి ఎన్నో విషయాలు ధోనీ నుంచి నేర్చుకోవాల్సినవి ఉన్నాయి. నన్ను కెప్టెన్‌గా నియమించినప్పుడు ధోనీలా అవ్వాలని అనుకున్నా. ధోనీ ఇంటర్వ్యూలు చూశాను. అతని నుంచి చాలా నేర్చుకున్నా.'అని ఫాతిమా చెప్పుకొచ్చింది. ధోనీ 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించగా.. అందుకు ఒక్క సంవత్సరం ముందు అంటే 2019లో ఫాతిమా వన్డేల్లోకి అరంగేట్రం చేసింది. ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే మహిళల వన్డే వరల్డ్ కప్‌లో పాక్ జట్టుకు ఫాతిమా నాయకత్వం వహిస్తుంది.




## బ్రాంకో ఫిట్‌నెస్ టెస్ట్ పాస్.. 'రోహిత్' టార్గెట్ 2027?



స్పోర్ట్స్ న్యూస్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్): ప్రస్తుతం క్రికెట్ ఆడకున్నా.. టీమిండియా కెప్టెన్ 'రోహిత్ శర్మ' పేరు ఇటీవలి రోజుల్లో సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది. రిటైర్మెంట్ సంగతి అటుంచితే.. అత్యంత కఠినమైందిగా నిపుణులు పేర్కొన్న 'బ్రాంకో' ఫిట్‌నెస్ టెస్టులో పాస్ అవుతాడా? అని మాజీలతో సహా అభిమానులు మాట్లాడుకుంటున్నారు. కెరీర్లో అత్యున్నత స్థాయికి చేరుకున్న హిట్‌మ్యాన్ ఫిట్‌నెస్ టెస్ట్ మీద అందరూ దృష్టిసారించడం ఇప్పుడు ఒకింత ఆశ్చర్యానికి గురిచేసేదే. అయితే అందరి సందేహాలను పటాపంచలు చేస్తూ.. రోహిత్ బ్రాంకో టెస్టులో పాసయ్యాడు. ఇక తన టార్గెట్ 2027 ప్రపంచకప్ అని చెప్పకనే చెప్పాడు.

2024 టీ20 ప్రపంచకప్ అనంతరం పొట్టి ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ఇచ్చాడు. ఇటీవల ముగిసిన ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్టుల నుంచి తప్పుకొన్నాడు. హిట్‌మ్యాన్ నిర్ణయం అందరినీ షాక్‌కు గురిచేసింది. హఠాత్తుగా టెస్టులకు రిటైర్మెంట్ ఎందుకు ప్రకటించాడని అందరూ చర్చించారు. ప్రస్తుతం రోహిత్ కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నాడు. టీ20, టెస్టులు వదిలేసినా వన్డేల్లో అయినా చాలా కాలం కొనసాగుతారనే అభిమానులు ఆశిస్తున్నారు. అయితే ఇటీవలి రోజుల్లో భారత క్రికెట్లో పరిణామాలు చూస్తే హిట్‌మ్యాన్‌ను కొనసాగనిస్తారా అనే సందేహాలు కలిగాయి.

రోహిత్ శర్మను పక్కన పెట్టి శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌ను చేస్తారనే ప్రచారం నెట్టింట మొదలైంది. ఈ నేపథ్యంలో హిట్‌మ్యాన్ భవితవ్యంపై అందరిలో సందేహాలు నెలకొన్నాయి. అదే సమయంలోనే అత్యంత కఠినమైన 'బ్రాంకో' ఫిట్‌నెస్ టెస్టును టీంఇండియాలో ప్రవేశపెట్టడం మరింత చర్చనీయాంశమైంది. హిట్‌మ్యాన్‌కు పొమ్మనకుండా పొగబెట్టడానికే ఈ టెస్ట్ తెచ్చారని మాజీ ప్లేయర్స్ ఆరోపించారు. అయితే రోహిత్ బ్రాంకో టెస్ట్ నెగ్గి తన ఫిట్‌నెస్‌పై ఉన్న సందేహాలకు తెరదించాడు. తాజాగా హిట్‌మ్యాన్ ఫిట్‌నెస్ టెస్ట్ పాసవడం చూస్తుంటే.. వన్డేల్లో మరో రెండేళ్లు కొనసాగాలనే పట్టుదలతో ఉన్నాడన్నది స్పష్టం అవుతోంది. 2027 వన్డే ప్రపంచకప్ టార్గెట్‌గా పెట్టుకున్నాడని తెలుస్తోంది. ఎందుకంటే వన్డే ప్రపంచకప్ అతడి కల అన్న విషయం తెలిసిందే.

# అప్పటి నుంచే షూటింగ్ స్టార్ట్..

## చిరంజీవి సినిమాపై బిగ్ అప్డేట్ ఇచ్చిన నిర్మాత



మూవీ న్యూస్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్): మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'మన శంకరవరప్రసాద్ గారు'. 'పండక్కి వస్తున్నారు' అనే క్యాప్షన్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రజెంట్ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. ఇక ఇటీవల చిరంజీవి బర్త్‌డే స్పెషల్‌గా వచ్చిన గ్లింప్స్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఇందులో హీరోయిన్‌గా నయనతారా నటిస్తుండగా.. విక్టరీ వెంకటేష్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఇటీవల డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రకటించిన విషయం తెలిసిందే.

ఇప్పుడు ఇదే విషయంపై మరోసారి క్లారిటీ ఇస్తూ షూటింగ్ అప్డేట్ ఇచ్చాడు నిర్మాత సాహు గారపాటి. తాజాగా 'కిష్కింధపురి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వేడుకలో పాల్గొన్న ఈయన 'మన శంకరవరప్రసాద్ గారు' గురించి మాట్లాడుతూ.. 'వెంకటేశ్ అక్టోబర్ నుంచి షూటింగ్‌లో జాయిన్ అవుతారు. సెప్టెంబర్ 5 నుంచి కొత్త షెడ్యూల్ ప్రారంభమవుతుంది' అని తెలిపారు. ఇది మెగాస్టార్ చిరంజీవి-విక్టరీ వెంకటేష్ కాంబోలో రాబోతున్న తొలి చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.

# టాలీవుడ్ యంగ్ హీరోపై మరో కేసు నమోదు




మూవీ న్యూస్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్): టాలీవుడ్ యంగ్ హీరో రాజ్ తరుణ్ పై మరో కేసు నమోదు అయింది. రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ఐఆర్ అయింది. జూన్ 30న తన అనుచరులతో కలిసి రాజ్ తరుణ్ నా కుటుంబసభ్యులపై దాడి చేశారని మాజీ ప్రేయసి లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంగారం ఎత్తుకెళ్లడంతో పాటు కుక్కను చంపారని ఆరోపించారు. ఈ ఘటనలో తన తండ్రి గాయపడినట్లు తెలిపారు. ఇది సైబరాబాద్ సీపీ దృష్టికి వెళ్లగా ఆయన ఆదేశాలతో నార్సింగి పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. కాగా, 2016లో హీరో రాజ్ తరుణ్‌తో కలిసి కోకాపేటలో విల్లా కొనుగోలు చేశానని, వ్యక్తిగత విభేదాల కారణంగా 2024 మార్చి నెలలో రాజ్ తరుణ్ ఇంటిని ఖాళీ చేశాడని లావణ్య తెలిపింది.

## ఆసక్తికరంగా కిచ్చా సుదీప్ "మార్క్" టైటిల్ గ్లింప్స్




మూవీ న్యూస్, 03 సెప్టెంబర్ (కెరటం న్యూస్): కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి "మార్క్" టైటిల్ ఖరారు చేశారు. "మార్క్" చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "మార్క్" సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "మార్క్" సినిమా టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్..అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను ఇంటెన్స్ లుక్ లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే టైటిల్ "మార్క్" ఉండబోతోంది. ఈ గ్లింప్స్ కు అజనీష్ లోకనాథ్ అందించిన బీజీఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న "మార్క్" సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.